**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 5 డిసెంబర్ 2024 పేజీలు : 6 వేల : 2.00


## పెద్దపల్లి వాసులకు శుభవార్త చెప్పిన రేవంత్

## గ్రూప్ 4 సిబ్బందికి నియామక పత్రాలను అందచేశారు



**మన వార్త** పెద్దపల్లికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాలను ప్రకటించారు. పెద్దపల్లిలో జరిగిన యువవికాసం సభలో ఆయన ప్రసంగించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని వందపడకల సామర్థ్యానికి పెంచుతూ నిర్ణయించారు.పెద్దపల్లి, ములుగు జిల్లాల్లో రెండు కొత్త ఆర్టీసీ డిపోలను ఏర్పాటు చేశారు.యువ వికాసం సభలో8,084 మంది గ్రూప్ 4 సిబ్బందికి నియామక పత్రాలను అందచేశారు. పెద్దపల్లికి నాలుగువరసల బైపాస్ రోడ్డును కూడా మంజూరు చేశారు. పెద్దపల్లి జిల్లాను ప్రత్యేకంగా తాము గుర్తిస్తామని రేవంత్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించింది పెద్దపల్లి వాసులేనని ఆయన అన్నారు. తెలంగాణను సాధించుకుంది మన కోరికలను నెరవేర్చుకునేందుకేనని ఆయన అన్నారు. ఉద్యోగాలు రావాలంటే తెలంగాణ రావాలని ప్రతి ఒక్కరూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించారన్నారు. కానీ పదేళ్ల నుంచి మన రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు రాలేదన్నారు.గత ప్రభుత్వం పదేళ్ల నుంచి...గతంలో రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ రైతులకు గిట్టుబాటు ధర రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారంటే తెలంగాణలో ప్రజాపాలన నడుస్తున్నట్లు అని ఆయన తెలిపారు. అయినా కొందరు కాళ్ల కింద కట్టెలు పెట్టడానికి అనేక రకాలుగా విమర్శలు చేస్తున్నారన్నారు. గత పదేళ్లలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక సాగునీటి ప్రాజెక్టునూ గత ప్రభుత్వం పూర్తిచేయలేకపోయిందన్నారు. ఈ ఏడాది కాలంలో అనేక అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పనులను చేపట్టామన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. తొలి ఏడాది 55,000 పోస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని, ఇది నిజంగా యువ వికాసం కాదా? అని ప్రశ్నించారు.

### ఆటో డ్రైవర్లకు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్లే..

## డిసెంబర్ 7న ఆటోలు బంద్




**మన వార్త** తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 7న ఒక రోజు తలపెట్టిన రాష్ట్ర బంద్ యథాతథంగా కొనసాగుతోందని, తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ జేఏసీ తెలిపింది.ఈ బంద్‌పై కొన్ని ఆటో సంఘాల నాయకులు బంద్ లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. జేఏసీ కన్వీనర్ వెంకటేశం హిమాయత్ నగర్ ఏఐటీయూసీ భవన్?లో వెల్లడించారు.ఆటో డ్రైవర్లకు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్లే.. రాష్ట్ర వ్యాప్తంగా ఆటో, క్యాబ్‌ల బంద్‌కు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఆందోళనలో భాగంగా సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలవడం జరిగిందని వివరించారు. ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఈనెల 6న ఆటో సంఘాల జేఏసీ నాయకులతో చర్చలు జరుపుతామని మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. 6న మంత్రి నుంచి స్పష్టమైన హామీ వస్తేనే బంద్ విరమిస్తామని.. లేకపోతే తమ ఆందోళన ఉధృతం చేస్తామని వెంకటేశం హెచ్చరించారు.

### దివ్యాంగులు ట్రాన్స్‌జెండర్లకు పెట్రోల్

## బంక్ ఏర్పాటు ఆది శ్రీనివాస్




**మన వార్త** కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజా ప్రయోజనాలు, సంక్షేమానికే పెద్దపీట వేశామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.ప్రజాపాలన సంబురాల్లో భాగంగా సిరిసిల్లలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా మహిళ క్యాంటీన్ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా విప్? మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారమన్నారు.ఎక్కడా లేని దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పెట్రోల్ బంక్?లు ఏర్పాటు చేశామని, వాటిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. రుద్రంగి, కోనరావుపేట మండలాలకు కొత్తగా మంజూరైన అంబులెన్స్‌ను వేములవాడ హాస్పిటల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో వేములవాడ, సిరిసిల్లలో ఎన్నో అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నామన్నారు. రాజన్న ఆలయ విస్తరణ, రోడ్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు.

## తెలంగాణలోని పలు జిల్లాల్లో భూ కంపం..




**మన వార్త** తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల భూ ప్రకంపనలు వచ్చాయి. డిసెంబర్ 4న ఉదయం ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో పలు చోట్ల భూమి కంపించింది.హైదరాబాద్ లోని పలు చోట్ల రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. జనం భయాందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ములుగు కేంద్రంగా రిక్టర్ స్కేలుపై 5.3 గా నమోదయ్యిందని అధికారులు తెలిపారు. భూమి లోపల 40 కి.మీ లనుంచి రేడియేషన్ ఉద్భవించిందని చెప్పారు.భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా మూడు సెకండ్ల పాటు భూమి కంపించింది. ఇల్లందులో స్వల్పంగా భూమి కంపించింది. మణుగూరు అశ్వాపురం మండలాల్లో ఆరు సెకండ్ల పాటు కంపించింది. ఖమ్మం నగరంతో , కామేపల్లి , కారేపల్లి మండలంలో ఒక్కసారిగా భూమి కంపించింది. ఇండ్లల్లో వైబ్రేషన్ రావడంతో స్థానికులు బయటకు పరుగులు తీశారు.వరంగల్ జిల్లా నర్సంపేట, ఏటూరు నాగారంలో స్వల్పంగా భూమి కంపించింది. ఉదయం7.28 నిమిషాలకు 3 సెకండ్ల పాటు కంపించింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల స్వల్పంగా భూమి కంపించింది. భూ ప్రకంపనలతో ఇళ్లలో ఉన్న జనం ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు.పెద్దపల్లి జిల్లాలో పలు చోట్ల మూడు సెకండ్ల పాటు స్వల్ప భూ ప్రకంపనలు వచ్చాయి. కరీంనగర్ విద్యానగర్ లోనూ భూమి కంపించిందని స్థానికులు చెప్పారు. కరీంనగర్ విద్యానగర్, దుర్గమ్మ గడ్డలోనూ భూమి కంపించింది.సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మూడపల్లిలో స్వల్పంగా భూమి కంపించింది. ఉదయం7.27 నిమిషాలకు 5 సెకండ్లు కంపించింది.కొమురం భీం ఆసిఫాబాద్..కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, చింతల మానేపల్లి మండలాల్లో రెండు సెకన్ల పాటు భూమి కంపించింది ఇళ్లల్లో నుంచి భయంతో పరుగులు తీశారు స్థానికులు. ఇళ్లల్లోని సామాగ్రి కిందపడిపోయాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


### రామగుండంలో ఖచ్చితంగా ఎయిర్ పోర్టు

## తీసుకొస్తాం: మంత్రి ఉత్తమ్




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం రికార్డ్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన యువ వికాసం సభలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క టీచర్ రిక్రూట్ మెంట్ అయినా జరిగిందా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. రాష్ట్రానికి రూ.10 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని.. తద్వారా వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఓ వైపు ప్రభుత్వ రంగం.. మరోవైపు ప్రైవేట్ రంగంపై ఫోకస్ పెట్టామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 60 ఐటీఐ సెంటర్లను అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చామని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళా సంఘాలకు కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో విస్మరించబడ్డ పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఇందులో భాగంగానే రామగుండంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. రామగుండంలో ఖచ్చితంగా ఎయిర్ పోర్టు తీసుకొస్తామని హామీ ఇచ్చార మంత్రి ఉత్తమ్. ఈ ఏడాది కాళేశ్వరం ప్రాజెక్ట్ నీళ్లు లేకుండానే రికార్డు స్థాయిలో వరి పంట సాగు వచ్చిందని తెలిపారు.

## ప్రశ్నించే గొంతును నిర్బంధించడం అప్రజాస్వామికం

**-తట్టు నారాయణ బిఆర్ఎస్..**



**జహీరాబాద్, డిసెంబర్ 4 (మన వార్తా):** సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పై అక్రమ కేసు నమోదు చేయడం అప్రజాస్వామీకం అని జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పత్రికా ప్రకటలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో హరీష్ రావు పై కేసు పెట్టిందని, ప్రజలకు వాగ్ధానం చేసిన ఆరు గ్యారంటీలు వంద శాతం అమలు అయ్యేవరకు ప్రజా క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడడం ఖాయమని అన్నారు.

## తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భూకంపం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4 ( మన వార్తా ప్రతినిధి)**

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భూకంపం చోటుచేసుకోవడం స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేసింది. ములుగు ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూమి కంపించగా, ఈ ప్రకంపనలు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్ జిల్లాలు సహా పలు ప్రాంతాల్లో స్పష్టంగా గుర్తించబడ్డాయి. ములుగు భూకంపం: రిక్టర్ స్కేలుపై తీవ్రత 5.3గా నమోదైంది.ఆంధ్రప్రదేశ్ విజయవాడ, జగ్గయ్యపేట సహా పలు ప్రాంతాల్లో ప్రజలు భయంతో బయటకు పరుగులు తీశారు.తెలంగాణ కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, చర్ల ప్రాంతాలు.అబ్దుల్లాపూర్‌మెట్, వనస్థలిపురం, హయత్‌నగర్ ప్రాంతాలు.ప్రతిస్పందన: అపార్ట్‌మెంట్ల నివాసితులు భయంతో బయటకు చేరుకున్నారు.స్థానిక అధికారులు: భూప్రకంపనల తీవ్రతను అధ్యయనం చేస్తూ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.భూకంపం సమయంలో భద్రతకు సంబంధించిన సూచనలను పాటించాలి. భవనాల లోపల పటిష్టమైన ప్రదేశంలో తలదాచుకోవడం లేదా బహిరంగ ప్రదేశాలకు చేరుకోవడం మంచిది. అధికారుల సూచనలు పాటించాలి.ఈభూప్రకంపనలు భవిష్యత్తులో మరింత సమస్యలు రానివ్వకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం.

## హామీలు అమలు చేయమంటే అరెస్టు చేస్తారా

**-పల్లె నర్సింహారెడ్డి.బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు...**



**ఇల్లంతకుంట డిసెంబర్: 04 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల గారడీ అని ఏడాది అవుతున్నా హామీలు అమలు చేయలేదని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను పూర్తిస్థాయిలో హామీలు అమలు పరచకుండా అడిగిన వారిని అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు జిల్లాకు సీఎం,వస్తున్నారు అంటే ముందస్తు అరెస్టులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని.వారి అరెస్టులకు ఎవరు భయపడేవారు లేరన్నారు.రైతులపై కాంగ్రెస్ ది కపట ప్రేమేనని రైతుల పైన ఎనలేని ప్రేమ చూపెట్టిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని విధాల ద్రోహానికి పాల్పడిందని ఒక్కొక్కరిగా అన్ని రైతులు గమనిస్తూ మోసపోయామని దొంగ హామీలను నమ్మి రైతులను రాజుల చేసిన బి.ఆర్.ఎస్.పార్టీ ని పొడగొట్టుకొని మాకు మేము గా మోసం చేసుకున్నామని ఇప్పుడు గోస పడుతున్నామని గ్రామాల్లో రైతులు కొనుగోలు కేంద్రాల కాడా మాట్లాడుకుంటున్నారని అన్నారు.మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి మంజూరు అయినప్పటికీ ముందుకు సాగక మండలంలోని ప్రజలు మెరుగైన చికిత్స కోసం ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఉన్న ఆసుపత్రిలో సరియగు వసతులు లేక పేద ప్రజలు సిరిసిల్ల కరీంనగర్ పట్టణాలకు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు.వెంటనే భవనం నిర్మించాలని అగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పనులు ఒక అడుగు ముందుకు వేస్తే పది అడుగులు వెనుకకు వేస్తున్నాయంటూ ఎద్దేవా చేశారు.ఇంకా చేయవలసిన రైతు రుణ మాఫీ పూర్తిస్థాయి లో చేయాలని లేని పక్షంలో మండల రైతుల పక్షాన వుండి బి.ఆర్.ఎస్ పార్టీ పోరాడుతుందని తేల్చి చెప్పారు.ఈ సమావేశంలో వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు వున్నారు.

## మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు సస్పెండ్



**హుజూర్ నగర్ డిసెంబర్ 4 మనవార్త**

సూర్యాపేట జిల్లా. హుజూర్ నగర్ నియోజకవర్గంలో మఠంపల్లి ఎస్సై గా విదులు నిర్వహిస్తున్న రామాంజనేయులు సస్పెన్షన్.పలు అవినీతి ఆరోప ణల నేపథ్యంతో జిల్లాలోని మఠంపల్లి ఎస్సై రామాంజనేయులును విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలంగాణ మల్టీ జోన్-2 ఐజీ సత్య నారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.మట్టపల్లికి చెందిన ఓ వ్యక్తి అమెరికాలో స్థిరపడ్డారు. ఇటీవల ఎస్సై రామాంజనేయులు ఆ వ్యక్తికి చెందిన కారు మట్టపల్లిలోనే ఉ ండటంతో తన సొంత అవసరాల కోసం వినియో గించుకొని తిరిగి ఇస్తానని తీసుకున్నారు. కానీ వారం రోజులు గడుస్తున్నా కారును తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుండ టంతో బాధితుడు ఈ విషయమై డీజీపీతో పాటు జిల్లా ఎస్పీకి ఈ- మెయిల్ ద్వారా పిర్యాదు చేశారు.ఎస్సైపై విచారణకు ఆదేశించిన అధికారులకు ఈ ఘటనతోపాటు పలు అవినీతి ఆరోపణలు వెలుగు చూసినట్లు సమాచారం.దీంతో ఎస్సై రామాంజనేయ లును విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

## వర్గీకరణ అమలు చేయాలని ఏక సభ్య కమీషన్ కు వినతి




**జహీరాబాద్, డిసెంబర్ 4 (మన వార్తా):** తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అభ్రహం మాదిగ ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ ఛైర్మెన్ జస్టిస్ షమీమ్ అత్తర్ కు వినతి పత్రం అందించారు. మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేలా రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు అయ్యే వరకు ఎలాంటి నియామకాలు గానీ, నూతనంగా నోటిఫికేషన్లు గానీ ఇవ్వరాదనిహొకమీషన్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సాడాకుల కృష్ణ మాదిగ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు మోరే భాస్కర్ మృతికి ఘన నివాళి అర్పించిన మాజీ మంత్రులు వనమా రేగా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4 ( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్ మృతికి ఘన నివాళులర్పించిన : వనమా రేగా.తెలంగాణఉద్యమకారుడు శ్రీ మోర భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందాడని తెలిసి వారి స్వగృహానికి మోరె భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివ దేహాన్నికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి శ్రీ వనమా వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు మరియు గ్రంథాల మాజీ కమిటీ చైర్మన్ శ్రీ దిండిగల రాజేందర్ వనమా వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## న్యూ మోతి నగర్ లోని నివసిస్తున్న వడ్డెర మరియు ఎరుకల వర్గాలను ఆదుకోండి



**-తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ ముదిరాజు..**

**మహబూబ్ నగర్. డిసెంబర్ 4. మన వార్త ప్రతినిధి :**

మహబూబ్నగర్ జిల్లాలోని న్యూ మోతి నగర్ దగ్గర గుట్టపై నివసిస్తున్న ఎరుకల మరియు వడ్డెర వర్గాలు నివసిస్తున్న వారిని పర్యటించిన ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ ముదిరాజ్ . ఇక్కడికి రావాలంటే ఎలాంటి రోడ్డు లేదు, వీరికి వసతి గృహాలు లేవు, తీవ్రమైన పరిస్థితిలో జీవిస్తున్నారు. ఇలా గుట్టల్లో జీవిస్తున్నారు కాబట్టి పాములు మరియు పురుగుల వలన వారికి ప్రాణహాని ఉంది, కాబట్టి వీరికి ఒక మంచి రోడ్డు మరియు ఉండటానికి నివాసాన్ని నిర్మించగలరని పాలమూరు ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి ని కోరుతూ వీరికి అత్యంత త్వరగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే మహబూబ్నగర్ జిల్లాలోని వడ్డెర మరియు ఎరుకల సంఘాలను ఏకం చేసి ఉధృతంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రజా పాలన అంటే మీరు మాత్రమే బాగుపడడం కాదు, పేదవాళ్లను ఆదుకోవడమే ప్రజల అని ఆయన ఆయన వివరించారు. ఇందులో భాగంగా సోషల్ మీడియా భాను ప్రసాద్, మరియు స్థానిక నివాస్తులు పాల్గొన్నారు.

## 2వ రోజు ధర్మ సమాజ్ పార్టీ ఉచిత విద్య, వైద్యం మరియు ఉపాధి, భూమి, ఇల్లు రిలే నిరాహార దీక్షలు




**-వికారాబాద్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ..**


వికారాబాద్ జిల్లా కేంద్రంలో 04/12/2024 రోజున ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో దగ్గర ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 3 కోట్ల మంది %దీజబిబిబిజబిజుదీజ% ప్రజలకు, అగ్రకుల పేదలకు ఉచిత విద్య, వైద్యం, మరియు ఉపాధి, భూమి, ఇల్లు సాధన కోసం 2వ రోజు నిరహార దీక్ష చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా బలహీన వర్గాల ప్రజలకు సమాధి కడుతుంది, కాబట్టి ప్రజలు ఈ దోపిడీ ప్రభుత్వాలకు సమాధి కట్టే యుద్ధానికి సిద్ధం కావాలని రవీందర్ మహారాజ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్, జిల్లా కో కన్వీనర్లు వెంకటేష్, మల్లికార్జున్ వివిధ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చందర్ నాయక్ ఎన్నిక



షాద్ నగర్ పట్టణంలోని కేకేఆర్ కన్వెన్షన్ హాల్ లో లంబాడి హక్కుల పోరాట సమితి షాద్ నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 6 మండలాల నూతన కమిటీ, నియోజకవర్గ స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా, నవాబుపేట మండలం,కొల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని సత్రోనిపల్లి తాండ నివాసి మా తాండలో మా రాజ్యం, తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీ సాధన ఉద్యమ నాయకుడు విస్లావత్ చందర్ నాయక్ ను లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ తెలిపారు. షాద్ నగర్ పట్టణములో జరిగిన సమావేశంలో విస్లావత్ చందర్ నాయక్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి నియామక పత్రాన్ని అందించినట్లు మూడవత్ రాంబల్ నాయక్ తెలిపారు.1998 సంవత్సరంలో గ్రామాల నుండి తండాలను విడదీసి తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని మా తాండలో మా రాజ్యం స్థాపన కోసం ఏర్పాటు అయిన లంబాడి హక్కుల పోరాట సమితి (నంగారాభేరి) ఉద్యమంలో విస్లావత్ చందర్ నాయక్ కీలకపాత్ర పోషించాలని రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ అన్నారు. ఆయన జాతికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యదర్శి నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన విస్లావత్ చందర్ నాయక్ మాట్లాడుతూ లంబాడి జాతి అభివృద్ధి కోసం జరిగే ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తండాల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. నా సేవలను గుర్తించి నాపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ గారికి, రాష్ట్ర కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రాబోవు కాలంలో అన్ని జిల్లాల,మండలాల,తండాల నూతన కమిటీలు ఏర్పాటు చేస్తానని, తండాల అభివృద్ధిలో జరిగే ఉద్యమంలో గిరిజనులందరిని భాగస్వామ్యం అయ్యేటట్లు చూస్తానని ఆయన అన్నారు.

## ఆర్‌టిఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు తనిఖీలు




**గద్వాల డిసెంబర్04:**-జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలో ఉన్న ఆర్‌టిఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. రవాణాశాఖపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ ఏసీబీ దాడులు జరిగినట్టు సమాచారం మంగళవారం రాత్రి 8:00 నుంచి బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించినట్లు సమాచారం. అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిత్యం వేలాది వాహనాల నుంచి లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఏసీబీ అధికారులు రైట్ చేశారు. ఏఎంఐ అధికారులు రమేష్, అమృతవర్షిని, కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, హెూమ్ గార్డ్ గోవిందులను ఏసీబీ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో..చెక్ పోస్టు ప్రాంతం నిర్మానుషంగా మారింది. ఒక్క వాహనం కూడా చెక్ పోస్ట్ దగ్గర నిలవకపోవడంతో..ఏం జరిగిందో అన్న పరిస్థితి అచెక్ పోస్టుపై ఏసీబీ అధికారుల దాడులుక్కడ ఏర్పడింది.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సైదాపూర్:- డిసెంబర్ 04(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంలొ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం రోజు హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజక వర్గం లో పొన్నం ప్రభాకర్ విజయం సాధించి సంవత్సరం అయిందని, నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారని , నియోజకవర్గంలో మిగిలిన పనులు వెగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. బుధవారం మంత్రిని కలిసిన వారిలో సైదాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ మండలంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




**సైదాపూర్ :- డిసెంబర్ 04 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** బుధవారం రోజు సైదాపూర్ మండల విద్యా వనరుల కేంద్రం లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సైదాపూర్ మండలం తహసీల్దార్ మంజుల పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులకు అన్ని విధాలుగా చేయూత అందించి జిల్లా సమగ్ర శిక్ష , మరియు విద్యాశాఖ తరుపున 21 రకాల సదుపాయాలు, పథకాలు, సమ్మిళిత విద్య తోడ్పాటుకు భవిత కేంద్రాలు, పాఠశాలలో అందిస్తున్న సేవల ను తెలియజేశారు. అనంతరం వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగ బాల బాలికలకు బహుమతులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర చారి, కాంప్లెక్స్ లు దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సుధా చంద్రన్ నాట్య ప్రదర్శన రవీంద్రభారతిలో ప్రశంసలు



**జగిత్యాల, డిసెంబర్ 4 (మన వార్తా ప్రతినిధి సాకేత)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మకంటి నాగరాజు గౌతమి కూతురు బొమ్మకంటి అంజన శ్రీ ( జూనియర్ సుధా చంద్రన్ ) జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూచిపూడి నాట్యంతో అందరిని ఆకట్టుకుంది. రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య నాట్యాన్ని చూసి అభినందించారు. అనంతరం అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అంజనశ్రీ ని జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్, మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, డాన్స్ మాస్టర్ మచ్చ దేవదాస్ పలువురు అభినందించారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల ,డిసెంబర్ 4 (మన వార్తా ప్రతినిధి సాకేత)**జగిత్యాల జిల్లా కేంద్రంలోని పెగడపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సంబంధించిన రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం ధరణి సమస్యలు, ఆఫీసుకు వచ్చే అన్ని దరఖాస్తులను, ఎప్పటికప్పుడు ఆర్జీలను ప్రజలకు అందించాలని ఆదేశించారు. అనంతరం రికార్డ్ గది, ఫైల్స్, ఆన్లైన్లో నమోదు దరఖాస్తులను పరిశీలించారు. ఎమ్మార్వో ఆఫీసుకు వచ్చే దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి ఫిర్యాదు లను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. ఆఫీస్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు.కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధను,ఎమ్మార్వో, మండల సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## బైండోవర్ ఉల్లంగిచడంతో లక్ష జరిమానా విధింపు




**జగిత్యాల, డిసెంబర్ 4 ( మన వార్తా ప్రతినిధి సాకేత)** జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన ఇదునూరి చందు పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయలు కు బైండోవర్ చేయడమైనది. అతను బైండోవర్ ని అతిక్రమిస్తూ మరల గుడుంబా అమ్మడంతో అతనిపై కేసు నమోదు చేసి జగిత్యాల రూరల్ తహసీల్దార్ ముందర హాజరు పరచడంతో అతనికి 1,00,000 (లక్ష రూపాయలు) జరిమానా విధించడం తో ఈరోజు ఇదునూరి చందు లక్ష రూపాయలు చలనా కట్టి రసీదు ను ఎక్సైజ్ సర్వేష్ గారికి అందించారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేష్ మాట్లాడుతూ జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,అమ్మడం,రవాణా చెయ్యడం , మరియు నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని కమీషన్ కు సూచన




**జహీరాబాద్, డిసెంబర్ 4 (మన వార్తా):** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 కు వ్యతిరేకమని, వర్గీకరణ దేశ సమగ్రతకు, పౌరుల మధ్య సమైక్యతకు గొడ్డలి పెట్టువంటిదని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం అధికారి కృష్ణవంశి ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అత్తర్ కు ఇచ్చిన వినతి పత్రంలో తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ ఛైర్మన్ ను మాల సామాజిక నాయకులతో కలిసి కృష్ణవంశి పలు విషయాలను క్రోడీకరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఇంకా సామాజికంగా వెనుకబడిన ఎస్సీ ఉప కులాల అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక సంస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను 100 శాతం ఆ వర్గాల అభివృద్ధికి, కేటాయించాలని, అట్టి నిధులను దారి మళ్లించే పాలకులను మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను తొలగించాలని సూచించారు. పెరిగిన ఎస్సీ జనాభా లెక్కల ప్రకారం 15 శాతం రిజర్వేషన్ నుండి 22 శాతానికి పెంచాలని అన్నారు. బ్యాక్ లాక్ పోస్టులను ప్రతి సంవత్సరం భర్తీ చెయ్యాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చెయ్యాలని, ఈడబ్లూ రిజర్వేషన్లను రద్దు చేసి, వారి అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక పథకాలను ప్రవేశపెట్టాలని సూచించారు. ఇప్పు డిప్పుడే ఐక్యమవుతున్న ఎస్సీలను అనగదొక్కడానికే ఎస్సీ వర్గీకరణ కుట్ర అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ జిఓ 29 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బహుజనులు భారత దేశ ప్రధాన స్రవంతిలో మమేకం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మహబూబ్ నగర్ ఎదుగుదలను ఇక ఎవరూ ఆపలేరు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**-మహిళలు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుంది..**
**-మహబూబ్ నగర్ ఎడ్యుకేషనల్ హబ్ గా ఎదగాలి...**
**-ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది...**

**మహబూబ్ నగర్. డిసెంబర్ 04. మన వార్త ప్రతినిధి :** మహబూబ్ నగర్ ఎదుగుదలను ఇక ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి . మహబూబ్ నగర్ లోని ఆల్ మదినా బిఎడ్ కళాశాల ( మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ) ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ ఒక విద్యాసంస్థను నెలకొల్పి గత 40 సంవత్సరాలుగా విద్యకు చేస్తున్న సేవలు అమోఘం అని, ఈ సందర్భంగా మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ వారిని ఆయన అభినందించారు.బాలికలు, మహిళలు బయటికి వచ్చి చదువుకొన్నప్పుడే సమాజం బాగుపడుతుంది అని సమాజ నిర్మాణం లో స్త్రీల పాత్ర చాలా గొప్పదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు ఉన్నటువంటి పోటీ ప్రపంచంలో కేవలం ప్రభుత్వ ఉద్యోగం మాత్రమే ముఖ్యం కాదని, మనకు ప్రైవేటు రంగంలో కూడా అనేక అవకాశాలు అధికంగా ఉన్నాయి అని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జరుగుతున్న నూతన విద్యా విధానాన్ని అందిపుచ్చుకుని నాణ్యమైన విద్యను భవిష్యత్తు విద్యార్థులకు అందించాలని, ఇప్పుడు డిజిటల్ బోర్డు లో విద్యావిధానం కొనసాగుతుంది అని,మన ముఖ్యమంత్రి కూడా మన మహబూబ్ నగర్ జిల్లాను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయుటకు అన్ని విధాలా సహకారం అందిస్తున్నారని, గతంలో మహబూబ్ నగర్ అంటేనే పిల్లల మర్రి, పాలమూరు గా ప్రపంచంలో గుర్తింపు ఉండేదని, రానున్న రోజుల్లో మహబూబ్ నగర్ ఎడ్యుకేషనల్ హబ్ గా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ జిల్లాలో మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాల కోసం ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని మదినాఎడ్యుకేషనల్ సొసైటీ, ఆల్ మదినా బిఎడ్ కళాశాల తరుపున ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు తన సొంత నిధులతో విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పెన్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ సజ్జద్ అహ్మద్, జనరల్ సెక్రెటరీ మహ్మద్ ఇమ్తియాజ్, అహ్మద్ కాస్మిక్, ప్రిన్సిపాల్ షబ్బీర్ బాషా ఉర్, జిల్లా మైనారిటీ సెల్ నాయకులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ ఎర్రగుంట నందు అదనపు తరగతి భవనం ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4 ( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవ లిమిటెడ్ సౌజన్యంతో నిర్మించిన మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంట నందు అదనపు తరగతి భవన ప్రారంభోత్సవం.నవ లిమిటెడ్ పాల్వంచ తన సామాజిక కార్యకలాపాలలో భాగంగా మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంట నందు నిర్వహించిన అదనపు తరగతిగదులప్రారంభోత్సవానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక సదుపాయములు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు. జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎం జి ఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. ముఖ్య అతిధి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సమాజాభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలనుఅభినందించారు. నవ వైస్ ప్రెసిడెంట్ మరియు యూనిట్ హెడ్ రియర్ అడ్మిరల్ ఎల్.వి శరత్ బాబు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా పలు ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలనుఅందిపుచ్చుకొని ఉన్నతస్థితినిఅధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామమూర్తి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, తహసిల్దార్ వివేక్, డీజీఎం చైర్మన్ కే .శ్రీనివాసరావు, లైసెన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, ఎన్. శ్రీనివాసరావు సివిల్ ఇంజనీర్, సిహెచ్ శ్రీనివాసరావు మరియు ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీసత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో పేద యువతి పెళ్ళికి చేయూత



**జగిత్యాల, డిసెంబర్ 4 (మన వార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన "తిరుమల లక్ష్మి – కీ.శే. రాజం కూతురు "అనూష అనే తండ్రి లేని పేద యువతి వివాహం నిశ్చయం అయ్యింది. ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన అమ్మాయి బంధువులు సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది. అలాగే వీలైన సహాయం అర్థించడం జరిగింది.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు శ్రీమతి పాంపట్టి విజయలక్ష్మి కుమారుడు కోడలు శ్రీ పాంపట్టి వెంకటేష్ – నిత్య సంతోషిని ఆర్థిక సహకారంతో అమ్మాయి వివాహంనకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు 14,000 రూపాయల విలువ గల బంగారు మంగళ సూత్రం , వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, అలాగే 25%ఖ+౦% బియ్యంను అందచేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటు మల్ల లక్ష్మీనారాయణ , ఎర్ర సత్తయ్య , వంగల లక్ష్మీనారాయణ, నలమాస్ రాజశేఖర్, పిప్పరి ఆంజనేయులు , పొన్నం సదాశివ్ మరియు మహిళా సభ్యులు జయశ్రీ , రమాదేవి , లక్ష్మి , అరుణశ్రీ , నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## రీల్ హీరోలం కాదు రియల్ హీరోలుగా ఒక కృష్ణ దాసుగా, ఒక అర్జునునిగా శ్రీరాముని వారధి కట్టిన సైన్యంలా మీరు తయారు కావాలి



**-సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి విశోక తీర్థ స్వామీజీ..**

**జగిత్యాల, డిసెంబర్ 4 (మనవార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల జిల్లా కేంద్రంలో హిందూ ఏకత ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో కృష్ణ దాస్ ను అరెస్ట్ నిరసిస్తూ విశేష సంఖ్యలో వివిధ ధార్మిక కుల సంఘాల, ఆధ్యాత్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రామాయణంలో సాక్షాత్తు విష్ణుమూర్తి అస్త్రం పట్టి అమ్మవారిని కాపాడుకోగలిగాడని మహాభారతంలో శ్రీకృష్ణ పరమాత్మ యుద్ధం చేయడానికి అర్జునుడికి ధైర్యం కల్పించి యుద్ధం చేయించి ధర్మం కాపాడాడని రామాయణ భారతాలను ఉటంకించారు. కేవలం ఆలయాలకు వెళ్లడమే హిందుత్వం కాదు, బొట్టు పెట్టుకుంటే హిందువులం కాదు, పూజా క్రతువులు చేస్తే హిందువులం కాదు ,మనం వెళ్లే ఆలయానికి ఇబ్బంది వస్తే తన కుటుంబంతో సహా కలసి పోరాడుతానని ఎవడైతే ఆలయాన్ని కూల్చిన వాడిని కనపడకుండా చేస్తాను అనే ధైర్యం హిందువులకు రావాలని ఆయన అన్నారు. ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో అపవిత్రం చేశారని అదేవిధంగా ఏపీలో ఎన్నో దేవాలయాలు కూల్చివేశారని ఇప్పటికే ఎన్నో ఆలయాలు ధ్వంసం అయ్యాయని మనం కలిసి ఏకం కాకపోతే మన పక్కన ఉండే వాడే శత్రువుగా మారుతాడు అని అన్నారు. మనోధైర్యాన్ని చూపిద్దామా? అని పలుమార్లు ప్రశ్నించారు. నిజామాబాదులో తమ ఆశ్రమానికి చుట్టుపక్కల హిందూ వేతరుల వల్ల తమకు ఇబ్బంది కలిగిందని అక్కడి తమ ఆశ్రమాన్ని అమ్ముకోవాల్సిన దుర్గతి గమనిస్తే మనది హిందూ దేశమేనా? అన్న సంశయం కలుగుతుందని అన్నారు. ధర్మం నిలబెట్టాల్సిన అవసరం లేదా ?అని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో కృష్ణ దాస్ అరెస్టుపై ఇస్లామిక్ తీవ్రవాదుల కుట్ర అని కృష్ణ దాసుకు న్యాయ సహాయం చేస్తామని ముందుకు వచ్చిన న్యాయవాదిపై దాడి చేయడం శోచనీయమన్నారు.. బంగ్లాదేశ్ స్వదేశంగా అవతరించడానికి భారత ప్రభుత్వం ,భారత సైన్యం ఎంతో త్యాగం చేసిందని తాము సెక్యులర్ వాదులుగా ఉంటామన్న బంగ్లాదేశ్ నేడు మతరాజ్యంగా మార్చడానికి హిందువులపై, దేవాలయాలపై దాడులు చేస్తున్నట్లు తెలుస్తుందని అన్నారు. మన దేశ ప్రభుత్వం అంతర్జాతీయంగా ఒత్తిడి తెచ్చి బంగ్లాదేశ్ లోని హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీలో శ్రీకృష్ణ ఆనంద గిరి స్వామి, జగదీశ్వరానంద స్వామి, శ్రీ ఆత్మానంద గిరి స్వామి, విషుశర్మ ,లక్ష్మీనారాయణ స్వామి ,మానాల కిషన్ గురుస్వామి, దశరథ్ రెడ్డి గురుస్వామి ,డాక్టర్. వెంకటరాజిరెడ్డి, డాక్టర్. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, జిడిగే పురుషోత్తం, పద్మాకర్, వివిధ ధార్మిక, ఆధ్యాత్మిక, కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులుగా అజార్



**గజ్వేల్ డిసెంబర్ 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు అజార్ ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అజార్ భారీ మెజార్టీతో గెలుపొందిన అజార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడతాను అని అన్నారు.

# మతోన్మాద భ్రమలో మందకృష్ణ,చౌకబారు ఆరోపణలు మానుకో




**–ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ మంత్రి నరసింహయ్య..**
సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తో కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మన స్మృతి తీసుకురావాలని కుట్రలు చేస్తుందని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి నరసింహయ్య అన్నారు. బుధవారం విలేకరులో సమావేశంలో మాట్లాడుతూ మను స్మృతిని అమలుపరిచేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల సంక్షేమానికి కృషి చేయకుండా విడదీసే కుట్రలు జరుగుతున్నాయని, భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారన్నారు. భారత పార్లమెంట్లో ఆర్టికల్ 341 సవరణ చేయకుండా వర్గీకరణ ప్రయత్నాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తే అందుకు వ్యతిరేకంగా భవిష్యత్తులో తీవ్ర ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. మందకృష్ణ వెంటనే మాలలకు క్షమాపణ చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కర్ణ, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితిరాష్ట్ర కో చైర్మన్ కేశవులు, కోఆర్డినేటర్ యాదయ్య,జిల్లా కన్వీనర్ గోపాల్, టౌన్ ప్రెసిడెంట్ శివ, కార్యవర్గ సభ్యులు మంత్రి బాలరాజ్, చెన్నయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



**గజ్వేల్ డిసెంబర్ 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ అయ్యప్ప దేవాలయం లో బుదవారం అయ్యప్పస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఉప్పల కిషోర్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ వల్ల సకల పాపాలు తొలగిపోయి, కోరిన కోర్కెలు నెరవేరుతాయని, ప్రతి సంవత్సరం అయ్యప్ప మాల ధారణ ధరిస్తూ భక్తులు స్వామి వారి కృపకు పాత్రులు అవుతున్నారని గజ్వేల్ లో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి శబరిమల అయ్యప్ప క్షేత్రం మాదిరిగా అత్యంత సుందరంగా ఉంటుందని, భక్తుల ఇలవేల్పు గజ్వేల్ అయ్యప్ప స్వామి దేవాలయం అని ఈరోజు ఉప్పల కిషోర్ స్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పురోహితులు నందబాల శర్మ, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, దుర్గం స్వామి, ఉప్పల కృష్ణమూర్తి, గంగిశెట్టి వెంకటేశం, తుమ్మ గణేష్, కూరగాయల రాంబాబు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు ప్రజా నాయకుడు




**–నూనె కుమార్ యాదవ్..**
**గజ్వేల్ డిసెంబర్ 04 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం ప్రజా సమస్యల పట్ల నిరంతరం పనిచేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు పై చక్రధర్ గౌడ్ తో కేసులు పెట్టించడం ఖండిస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనపై దృష్టి సారించాలని, ప్రజల దృష్టి మరల్చడానికి మాజీ మంత్రి హరీష్ రావు పై కేసులు పెట్టడం సరికాదని అన్నారు ఈ కార్యక్రమంలో భాను ముదిరాజ్, శ్యాం కుమార్ పల్లె బాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు



**గజ్వేల్ డిసెంబర్ 04(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల ఆర్యవైశ్య నాయకులు బుధవారం మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య తృతీయ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జగదేవపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుకుటపు కొండలు మాట్లాడుతూ హైదరాబాద్ హైటెక్స్ లో ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో కీర్తి శేషులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై రోశయ్య కు ఘన నివాళి అర్పించడం జరిగిందని, రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొన్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు గంప శ్రీనివాస్ అయిత రత్నాకర్, సముద్రాల హరినాథ్, చంద్రశేఖర్, బుద్ధ సత్యం, పెద్ది శ్రీనివాస్, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాట్లావత్ బిమ్లా నాయక్ ను సన్మానించిన పాత్రికేయులు



**డిసెంబర్ 4 మన వార్తా ప్రతినిధి**
కల్వకుర్తి ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని అభినందిస్తూ కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన పాట్లావత్ బిమ్లా నాయకు ను కల్వకుర్తి పాత్రికేయులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవభూమి న్యూస్ రిపోర్టర్ కొంపర్తి రామకృష్ణ వుదయం రిపోర్టర్ హబీబ్ వార్త మిర్రర్ రిపోర్టర్ వెంకటేష్ ప్రజా సాక్షి రిపోర్టర్ కృష్ణయ్య మన నేటి తెలంగాణ రిపోర్టర్ రవి. తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా ప్రజాపాలన సంబరాలు



**కుత్బుల్లాపూర్,డిసెంబర్,4,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్,126 జగద్గిరిగుట్ట డివిజన్లలో ప్రజాపాలన సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ప్రజాపాలన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత కొలన్ హన్మంతరెడ్డి నర్సారెడ్డి భూపతి రెడ్డి గార్లతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని పలువురు మున్సిపల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్లనుందన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పెద్దపల్లి సభకు తరలిన వార్డు ప్రజలు..



**హుజురాబాద్, డిసెంబర్ 04 ( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ పట్టణం 30 వార్డు నుండి పెద్దపల్లి లో జరిగే కాంగ్రెస్ యువ వికాస సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హుజురాబాద్ పట్టణంలోని 30 వార్డు కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోట రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు తెలుపుతూ నిరుద్యోగులు, రైతుల గురించి ఆలోచించి అటు నిరుద్యోగులకు భరోసా, ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తూ రైతుల సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని 30 వార్డ్ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ తో పాటు వల్లకట్ల సాయి, సామంతుల సంతోష్, నార్లగిరి శ్రావణ్, గణేష్, జెల్లా అశోక్, గుర్రపు నాగరాజు, బుర్ర శ్రావణ్, ఎదురుగట్ల నాగరాజు, ఎర్ర అనిల్, రామగిరి శివ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, పట్టణ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. అప్సర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫాం పంపిణీ



**కుత్బుల్లాపూర్,డిసెంబర్,4,(మన వార్త)**
జగద్గిరిగుట్ట డివిజన్ లో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా శివానగర్ 2 అంగన్వాడీ కేంద్రంలో టీచర్ గుండ్ర శ్రీలత. చిన్నారి బాలబాలికలకు యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి పాల్గొన్నారు. శివానగర్ 2 అంగన్వాడీ టీచర్ గుండ్ర శ్రీలత మాట్లాడుతూ మూడు సంవత్సరాల వయసు నుండి ఐదు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రం లో చేర్పించాలని వారికి పౌష్టిక ఆహారము తో పాటు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి. అంగన్వాడీ టీచర్ గుండ శ్రీలత. హెల్పర్ రుక్మిణి. మరియు గవర్నమెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు చిన్నారి బాలబాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వార్డులోని సమస్యలు తీర్చాలంటూ మున్సిపల్ సిబ్బందికి వినతి పత్రం



**హుజూర్ నగర్ డిసెంబర్ 4 మనవార్త**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ 23వ వార్డులో ఎన్ఎస్పికి చెందిన ప్రభుత్వ స్థలం ఎక్కువగా ఉండటంతో కంప చెట్లు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి పాములకు ఆవాసంగా మారి పాములు ఇండ్లలోకి వస్తున్నాయని బీఎస్ఎన్ఎల్ టవర్ దగ్గర మూడు రోడ్ల కూడలిలో ఆదివారం,గురువారం అమావాస్య రోజులలో బాణామతికి సంబంధించి పసుపు కుంకుమతో కూడిన వస్తువులు ఆందోళనకు గురి చేస్తున్నాయని అక్కడ స్ట్రీట్ లైట్ మరియు సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని వార్డు ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోతున్నారు. 23వ వార్డు పరిధిలో భవిత స్కూల్ కి వెళ్లే దారిలో మురికి నీరు జమై రాకపోకలు ఇబ్బందిగా మారిందని సిసి రోడ్డు లేదా మట్టి రోడ్డు వేయాలని వార్డు ప్రజల విజ్ఞప్తి చేశారు మురికి కాలువలలో పూడిక తీసి బ్లీచింగ్ పౌడర్ దోమల మందు స్ప్రే చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తూ హుజూర్ నగర్ మున్సిపాలిటీలో అధికారులు ఎవ్వరూ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గోపి ఉపేందర్ కె.శ్రీను మంగయ్య, సోమయ్య, రవి వెంకీ నాగరాజు రాములు తదితరులు పాల్గొన్నారు. ఇట్టి విషయమై 23వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్యను వివరణ కోరగా ఎన్ఎస్పికి చెందిన ప్రభుత్వ స్థలం కాబట్టి మున్సిపాలిటీ ఏవిధమైన పనులు చేయలేదని తెలిపారు.

# బీజేపీ సభను విజయవంతం చేయండి..



**–ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు...**
**జమ్మికుంట, డిసెంబర్ 04( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేశారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం కోసం నేడు 4 గంటలకు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి రానున్నారని తెలిపారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని సంపత్ రావు ఒక ప్రకటనలో కోరారు.

# ఆటపాటాలతో ఉల్లాసం ఇంధన్ పల్లి ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్




**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)**
జన్నారం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంధన్ పల్లి లో ఇంధన్ పల్లి ఎఫ్ఆర్ఓ ,శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులకు షటిల్ కిట్టును అందజేశారు. అదేవిదంగా లాంగ్ జంప్ పిట్ ను ప్రారంభించారు. ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో రాణించాలని, క్రీడల వలన శారీరకంగా, మానసికంగా దృడంగా ఉంటారని ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు ఎఫ్ఆర్ఓ శాలువతో సత్కరించారు. కార్యక్రమం లో ప్రదానో పాధ్యాయులు బి .రాజేందర్ గారు , ఎఫ్ ఎస్ ఓ రవి ,పిడి శివనూరి తిరుపతి , ఉపాధ్యాయులు జడి రాజన్న , శ్రీకాంత శర్మ , లక్మాన్, అంజన్న, లక్మి నారాయణ, పార్వతి, మాడావి కొండు, పృధ్విని , వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

**–నెమ్మాది వేంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి...**



**హుజూర్ నగర్ డిసెంబర్ 4 మనవార్త**
హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడే పల్లి మండల కేంద్రము లోని మేదర మెట్ల సీతరామయ్య భవన్ లో బుధవారం నాడు సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నెమ్మాది మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడులను తెచ్చి కార్పొరేట్ శక్తులకు లాభాలు రావడం కొరకు కార్మికుల పొట్టలు కొట్టి కార్పొరేట్ ఖజానా నింపేందుకు పని చేస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు అన్నారు.మోడీ మూడవ సారి అధికారం లోకి వచ్చిన తర్వాత మరింత దూకుడుగా వ్యవహరిస్తూ వ్యవసాయ నల్ల చట్టాలను కొనసాగిస్తూ లేబర్ చట్టాలను కొనసాగిస్తుందన్నారు.రాష్ట్రం లో అధికారము లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం షెడ్యూల్ పరిశ్రమలలో పని చేసే కార్మికుల వేతన సవరణ ఒప్పందాన్ని అమలు చేయకుండా గత టి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటే మరింత అన్యాయం చేశారని అన్నారు.అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామ పంచాయితీ కార్మికులకు కేటగిరి వారీగా వేతనాలు ఇవ్వాలని నెమ్మాది కోరారు. డిసెంబర్ 7న సూర్యాపేట జిల్లా కేంద్రం లో సీఐటీయూ జిల్లా కార్యాలయం లో జిల్లా వర్క్ షాపు ఉంటుందని రానున్న కాలంలో జిల్లా వ్యాపితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు షేక్ యాకుబ్,రణపంగి కృష్ణ పాల్గొన్నారు.


## పెద్దపల్లిలో కాంగ్రెస్ యువ వికాస సభకు తరలివెళ్లిన నాయకులు



**జమ్మికుంట, డిసెంబర్ 04( మన వార్త):**
పెద్దపల్లిలో కాంగ్రెస్ యువ వికాస సభకు తరలివెళ్లిన యువత,రైతులు.ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు తెలుపుతూ,నిరుద్యోగులు, రైతుల గురించి ఆలోచించి అటు నిరుద్యోగులకు భరోసా ఉద్యోగ నియామక పత్రాలు ఆందజేస్తూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళు తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. పెద్దపల్లిలో జరిగిన యువ వికాస సభకు నాయకులు,యువత,రైతులు.తరలివెల్లారు.హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.ఈ సభకు పెద్దఎత్తున హుజురాబాద్ నుండి యువత,రైతులు,కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు.ఈ సభతో కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ పెరిగింది.నిరుద్యోగులకు యాభై ఐదు వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని,రైతులకు రుణమాఫీ,బోనస్ ఇస్తూ మరింత బాధ్యతగా ముందుకు వెళ్తామనీ ఈ సభ ద్వారా స్పష్టమైందని తెలిపారు.రానున్న నాలుగేళ్లలో మరింత బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి,నాయకులు, పలువురు కౌన్సిలర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14 న జాతీయ లోక్ అదాలత్

**–న్యాయమూర్తి వెంకటేష్.....**



**వేములవాడ డిసెంబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
జాతీయ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ లను నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,న్యాయమూర్తి వెంకటేష్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సామావేశంలో అయన మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన 1374 కేసులు గుర్తించినట్లు, వాటిలోని 1095 కేసులలో కక్షిదారులకు నోటీసులు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. నోటీసులు అందుకున్న వారు ఆ రోజు లోక్ అదాలత్ లకు హాజరై వారిపై కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. లోక్ అదా లతులలో కేసుల రాజీ ద్వారా సత్వర పరిష్కారంతోపాటు సమయం, డబ్బు వృధా కాకుండా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ లోక్ అదాలతులు ఇచ్చే తీర్పులకు అప్పిల్ ఉండదని ఆయన తెలిపారు.ఈ లోక్ అదాలతో రాజీచేదగిన క్రిమినల్,సివిల్, ఫ్యామిలీ, బ్యాంక్,మోటార్ ప్రమాద కేసులతోపాటు, చెక్ బౌన్స్,డ్రంక్ అండ్ డ్రైవ్,ట్రాఫిక్ చలాన్ లతో పాటు ఇతర కేసులను కూడా పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ లోక్ అదాలత్ లను అందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## సిఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనాలని కమీషనర్ పిలుపు

**జహీరాబాద్, డిసెంబర్ 4 (మన వార్తా):** సిఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనాలని జహీరాబాద్ పురపాలక సంఘం కమీషనర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సిఎం కప్ క్రీడా పోటీలు ఈ నెల 10, 11, 12 తేదీలలో పురపాలక సంఘం పరిది రంజోల్ పాలిటెక్నిక్ కళాశాల లో నిర్వహించబడినని పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వెబ్సైట్ సూచించిన **%https//cmcup2024.telangana.gov.in%** ద్వారా ఆన్ లైన్లో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, ఫుట్ బాల్, యోగ తదితర క్రీడలు ఉన్నాయని పేర్కొన్నారు.

## రాజన్న ఆలయ 6 రోజుల హుండీ ఆదాయం...



**వేములవాడ డిసెంబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
రూ. 1కోటి,34లక్షల,45 వేల,031 రూపాయలు.(1,34,45,031, రూపాయలు)బంగారం: 173 గ్రాముల 000 మిల్లి గ్రాములు వెండి: 011 కిలోల 000 గ్రాములు హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి శ్రీ వినోద్ రెడ్డి ,ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హెూమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ లలిత సేవా సమితి వారు పాల్గొన్నారు.

## సుజాతనగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మకంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4( మన వార్తా ప్రతినిధి)**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., కొత్తగూడెం వారి అధ్వర్యంలో నిర్వహించబడుతున్న సుజాతనగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖి చేసినారు. ఈ సందర్భంగా ధాన్యంకొనుగోలు కేంద్రం లో ధాన్యం ను ఆరబెట్టుకున్న రైతులతో మాట్లాడతూ ధాన్యం బాగఆరబెట్టుకుని తెమ శాతం 17 లొపు వచ్చిన తర్వాతనే తూర్పాల పట్టాలని రైతులకి తగు సూచనలు చేశారు. ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి మద్దతు ధరను పొందాలని, తప్పని సరిగా నిబంధనల ప్రకార ధాన్యం యొక్క తేమ శాతం 17%లో ఉండే లాగ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులు చేపలు పెంచాలి అని మునగ సాగు పై ప్రత్యేక దృష్టి సారించాలని, మునగ సాగు కొరకు రైతులు ముందుకు రావాలని కొరినారు, వరి ధాన్యం బోనస్ పై ఎటువంటి అపోహలు వద్దని బోనస్ రైతుల ఖాతలో జమచేస్తూమాని తెలియజేసారు, సొసైటీ సిబ్బంది రైతులకి ఇబ్బందిలేకుండ ధాన్యం కొనుగోలు నిర్వహించాలని, ఎప్పటి లారిలను అప్పుడె ఆన్ లైన్ చేసి రైతుల ఖాతలో వెంటనే డబ్బులు జమ ఆయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారిచేసినారు. ఈ కార్యక్రమాల్లో డి ఎస్ సి ఓ రుక్మిణిదేవి, డిఎం సివిల్ సూపర్ ఎస్ యాస్ త్రీనాథ్ బాబు, మండల వ్యవసాయ అధికరి జి నర్మద, ఎమ్మార్వో శిరీష, ఎంపీడీవోబి భారతి, డి టి ఉమామాహేశ్వర రావు, సినయర్ అసిస్టెంట్ తోలెం బాబు, మానిటరింగ్ అధికారి జయశ్రీ సుజాతనగర్ ఎస్సై మాలోతు రామాదేవి, వ్యవసాయ విస్తరణ అధీకారులు శరత్,నరసింహ, ప్రనుష, సొసైటీ సీఈఓ సారయ్య, సొసైటీ ఇంచార్జి సైదులు,శివ రైతులు నల్లగోపు పుల్లయ్య, కటికనేని సూధాకర్ రావు, వడుగు శ్రీను, భూక్య రమేష్, లావుద్య దేవిసింగ్, షేక్ బాడె బాబు, తదితర రైతులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ స్త్రీ మరియు పురుష జట్లఎంపిక



**హుజూర్ నగర్ డిసెంబర్ 4 మనవార్త**
హుజూర్ నగర్ నియోజకవర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలపాలెం నందు 4%ష్ట్ర% ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ సూర్యాపేట జిల్లా జట్ల ఎంపికలను సూర్యాపేట జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఉస్మాన్ షేక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇక్కడ ఎంపికైన మహిళ జట్టు ఈనెల 7, 8, 9 తేదీలలో జగిత్యాల జిల్లాలో జరిగే 4%ష్ట్ర% సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఉమెన్ బేస్ బాల్ టోర్నమెంట్ కు వెళ్ళవలసి ఉంటుంది.ఇదే నెల 13, 14, 15 తేదీలలో మహబూబాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్ లో జరిగే 4%ష్ట్ర% సీనియర్ మెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్బాల్ టోర్నమెంట్ కు వెళ్లాల్సి ఉంటుంది.ఈ సెలక్షన్స్ కు సూర్యాపేట జిల్లా నలుమూలల నుండి స్త్రీ మరియు పురుష క్రీడాకారులు 60 మందికి పైగా పాల్గొనడం జరిగింది.ఈ సెలక్షన్స్ లో పాల్గొన్న వారిలో నుండి 18 మందిని సూర్యాపేట జిల్లా మహిళా జట్టుకు,18 మందిని సూర్యాపేట జిల్లా పురుష జట్టుకు ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంకిత్ రెడ్డి ఎస్ఐ చింతలపాలెం సోందు మియా, చింతలపాలెం షేక్ మక్బుల్ పాషా డి. నారాయణరావు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు. ఉస్మాన్ షేక్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు మరియు సూర్యాపేట జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి వివిధ పాఠశాల నుండి విచ్చేసిన పిడిఎస్ పి ఈ టి ఎస్ఏ.సునీత కె.సుభద్ర వి.వాణి స్థానిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి పెండెం శ్రీనివాస్ సాదే సురేష్ ఫాతిమా జ్యోతి నిర్మల కుమారి పద్మావతి ఏపూరి సురేష్ షాహిన్ బేగం సిఆర్పి నాగయ్య విజయ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ చర్ల మండలం అధ్యక్షులుగా చల్లగుండ్ల సతీష్ చౌదరి మండల ఇన్చార్జిగా సామల ప్రవీణ్ నియమాకం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4 (మనవార్త ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చెసారు. ఈ సమావేశం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ పాల్గొని మాట్లాడారు. దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రయోజనం కొరకు సర్వజన హితాయా.... సర్వజన సుఖాయా... అనే నినాదంతో బెహన్ జి కుమారి మాయవతి నాయకత్వంలో ముందుకెళ్తున్న రాజకీయ వేధిక అన్నారు. ఎస్ సీ, ఎస్ టీ, బీసీ మైనారిటీ నిరుపెద వర్గాలందరూ బహుజన సమాజ్ పార్టీ సామాజిక పరివర్త ఉద్యమంలో భాగస్వామ్యులు అవ్వాలన్నారు. అనంతరం చల్లగుండ్ల సతీష్ చౌదరిని పార్టీలోకి ఆహ్వానించి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నిర్మాణం కోసం చల్లగుండ్ల సతీష్ చౌదరిని చర్ల మండల పార్టీ అధ్యక్షులుగా నియమించారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా, చర్ల మండల పార్టీ ఇన్చార్జిగా సామల ప్రవీణ్ ని, నియోజకవర్గ కోశాధికారిగా, దుమ్ముగూడెం మండలం పార్టీ ఇన్చార్జిగా కొప్పుల నారాయణని నియమించారు. పార్టీలో నూతనంగా భాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు సతీష్ చౌదరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోనని, కచ్చితంగా పార్టీ అభివృద్ధి కోసం, బహుజన ప్రజల వర్గాల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని తెలిపారు. పార్టీలోకి ఆహ్వానించినందుకు బాధ్యతలు అప్పజెప్పినందుకు పై కమిటీ నాయకులకు పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు తుది జాబితా డిసెంబర్ 30 న విడుదల..

**–ఎస్.రాజేశ్వర్ వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి...**



**వేములవాడ డిసెంబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వేములవాడ నియోజకవర్గం అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాజేశ్వర్ వేములవాడ ఆర్డీఓ సమావేశాన్ని నిర్వహించారు.సమావేశం లో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు గడువు ఈ నెల 9 న ముగిస్తుందని, ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదైన వారి తుది జాబితా ఈనెల 30న ప్రకటించబడునన్నారు.హర్హులైన పట్టభద్రులు మరియు టీచర్స్ తప్పని సరిగా ఓటు నమోదు చేసుకొని,ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టభద్రులను,టీచర్స్ ను ఆర్డీఓ కోరారు.స్పెషల్ సమ్మరీ రివిజన్ డిసెంబర్ 26 వరకు ఓటరు నమోదు కార్యక్రమం యధావిధిగా జరుగునన్నారు. ఫామ్ 6,7,8, ల ద్వార ఓటరుగా నమోదు, చేర్పులు,మార్పులు చేసుకోవచ్చునన్నారు.స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు తుది జాబితా జనవరి 6 న ప్రకటించడం జరుగునని ఆర్డీఓ తెలిపారు.పై సమావేశమునకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్నారపు శ్రీనివాస్ కాంగ్రెస్, పోలాస నరేందర్ బి.అర్.ఎస్, పిన్నింటి హన్మాండ్లు బి. జె.పి, సిహెచ్,రామస్వామి గౌడ్ టి.డి.పి పార్టీల నేతలతో పాటుగా ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

# కొన్ని సెకన్లు కంపించిన భూమి..

**జమ్మికుంట, డిసెంబర్ 04( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణ, మండల స్వల్ప భూకంపంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.మండలంలోని పలు గ్రామాలతోపాటు పట్టణంలో బుధవారం ఉదయం దాదాపు 7 గంటల 27 నిమిషాల సమయంలో స్వల్ప భూకంపం కంపించి కొన్ని సెకండ్ల పాటు భూమి కనిపించడంతో ఇండ్లలోని వస్తువులు కదిలినట్లు తెలిపారు. ఒకేసారి చప్పుడు వచ్చినట్లు రావడంతో ఏం జరిగిందో తెలుసుకునే లోపే క%శీ%పించడం ఆగిపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.ఇంట్లో ఉన్న సామాన్లు బీరువాలు ఊగడం భూమి ఊగినట్టుగా ఆనవాళ్లు, కనిపించాయి. తెల్లవారుజామున ఈ సంఘటన జరగడంతో తీవ్ర భయాందోళన చెందారు.ఇంట్లోని వ్యక్తులు బయటకు పరుగులు తీశారు.

## రుద్రంగిలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న తాసీల్దార్



**రుద్రంగి, డిసెంబర్ 4: (మన వార్త ప్రతినిధి కంటే స్వామి )**రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి 428 సర్వే నెంబర్లో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను తాసీల్దార్ శ్రీలత అధికారులతో కలిసి బుధవారం కూల్చివేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్కుమార్ ఝూ బుధవారం ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తుండగా గ్రామంలోని ప్రభుత్వ భూమి 428 సర్వే నెంబర్లో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణం చేపట్టడంతో ఆక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని జిల్లా కలెక్టర్ సందీప్కుమార్ ఝూ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ సందీప్కుమార్ ఝూ సూచించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ భూమి 428 సర్వే నెంబర్ లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**హుజూర్ నగర్ డిసెంబర్ 4(మన వార్త)**
హుజూర్ నగర్ నియోజకవర్గం గోవిందపురంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా 8వ వార్డు కౌన్సిలర్ సౌజన్య హాజరయ్యారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాధలను ఆప్తులను తన కరుణ హస్తాలతో దగ్గరికి చేర్చుకున్న మదర్ థెరిస్సా లా మనము కూడా ఎవరిని చిన్న చూపుగా చూడకూడదు ఎవరిని హేళన చేయకూడదు ఆమెలా మనం కూడా మంచి మనసు కలిగి ఉండాలని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరాంజనేయులు శ్రీను రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**-రాజశేఖర్ రెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి..**



**జహీరాబాద్, డిసెంబర్ 4 (మన వార్త):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూరి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. జహీరాబాద్ పట్టణం శివాజి విగ్రహం వద్ద జహీరాబాద్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి జగన్నాథ్ అధ్యక్షతన జరిగిన సభలో రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చకుండా ప్రజలను 66 మోసాలపాలు చేసిందని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ పూర్తిగా ఇవ్వలేదని, రైతు భరోసా ఇవ్వక నానా ఇబ్బందులు చేస్తుందని, నిరుద్యోగ భృతి ఊసే లేదని, ఏమైందని ప్రశ్నించారు. రైతుల భూములను ఫార్మా కంపనీలకు అప్పజెపుతూ, రైతులను రొడ్డుపాలు చేస్తుందని అన్నారు. నారింజ ప్రాజెక్ట్ తో సాగు నీటిని అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. జిల్లా నుండి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రాతినిథ్యం వహిస్తున్న దామోదర రాజనర్సింహ జహీరాబాద్ ప్రాంతలో వాయుకాలుష్యం ప్రదజల్లుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు తులం బంగారం ఎంత మందికి ఇచ్చారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ పురి, అప్పం శ్రావణ్, విశ్వనాథ్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, అరుణ్, మంజుల కౌలాస్, గంగవరం మల్లేష్, జగన్, సతీష్, జగన్నాథం, సంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్, కుల్కర్ణి, ఉపేందర్, కాశీనాథ్ పాటిల్, ఆఫ్సర్ దిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పశుగణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం



**వేములవాడ డిసెంబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ గ్రామంలో బుధవారం కరీంనగర్ పశుగణావృద్ధి సంస్థ అధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరంలో భాగంగా 45 గేదెలు,15 ఆవులు,12 దూడలకు గర్భకోశ వ్యాధి,చూడి పరీక్షలు, దూడలలో నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. ఉచిత పశువైద్య శిబిరంలో పశు వైద్యాధికారులు డాక్టర్ దీప్తి రెడ్డి(రూరల్),డాక్టర్ అభిలాష్(అర్బన్),సూపర్ వైజర్ రాములు,గోపాల మిత్రలు కట్కూరి శ్రీనివాస్, రాజు,వెటర్నరీ అసిస్టెంట్ శంకర్,కరీంనగర్ డైరీ,హెరిటేజ్ డైరీ అధ్యక్షులు,పాడి రైతులు అనిల్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ సాయి రైస్ మిల్లు పై పొల్యూషన్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్

**-పొట్టు దుమ్ము ధూళి బూడిద వివరీతంగా వెదజల్లుతుంటే అధికారులకు కనబడట్లేదా..**



**హుజూర్ నగర్ డిసెంబర్ 04 మన వార్త**
హుజూర్ నగర్ పట్టణంలోని మాధవ రాయిని గూడెం స్టేజి వద్ద గల శంకరసాయి రైస్ ఇండస్ట్రీస్ ముందు మాధవ రాయిని ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. శంకరసాయి లైన్ ఇండస్ట్రీన్ నుండి వచ్చే దుమ్మూ, బూడిద, వరిపొట్టు తమ ఇండ్లల్లోకి వచ్చి చేరుతుందని, వారి ఇండ్లల్లో పడిన బూడిదను రైస్ మిల్లు యాజమాన్యానికి చూపించేందుకు బస్తాలలో తెచ్చి యాజమాన్యం అందుబాటులో లేకపోవడంతో బూడిదను మిల్లులోనే టేబుల్ పై పోశారు. బూడిదను చూసిన వారు సైతం అవాకయ్యారు. తమ ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయంటూ రైస్ మిల్ యజమానులతో మాట్లాడేందుకు రాగా రైస్ మిల్లు యజమానులు ఎవరూ కూడా అందుబాటులో లేరు. వారికి ఫోన్ లు చేయగా అందుబాటులో లేమని,రేపు వస్తాం, మాపు వస్తాం అంటూ తప్పించుకుని తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మీడియా మాట్లాడుతూ శంకరసాయి రైస్ ఇండస్ట్రీన్ నుండి వచ్చే దుమ్మూ, బూడిదతో తమ ఇండ్లు గుల్లవుతుందని, ఉతికి ఆరేసిన బట్టలు పాడవడమేకాక, తాము వండుకున్న వంట కూడా బూడిద పాలవుతుందని తెలిపారు. రైస్ మిల్లు నుండి వచ్చే వ్యర్థాల వలన తమ ఆరోగ్యాలు కూడా దెబ్బతింటున్నాయని, దగ్గు, జలుబులతోపాటు పసిపిల్లలకు వాంతులు అవుతున్నాయని తెలిపారు. ఇదే విషయమై గతంలో రైస్ మిల్లు యజమానులతో మాట్లాడటం జరిగిందని, ఆ నమయంలో మిల్లు యజమానులు మా మిల్లు ముందా మీకాలనీ ముందా అంటూ అర్థం వర్థం లేని ప్రశ్నలు అడిగారని తెలిపారు. పొల్యూషన్ బోర్డ్ వారు వెంటనే తమ మొర ఆలకించి శంకరసాయి రైన్ ఇండస్ట్రీ పై తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

# కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ..



**జమ్మికుంట, డిసెంబర్ 04( మన వార్త):**
జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య సోదరుడు పొనగంటి బుచ్చయ్య బుధవారం రోజు ఉదయం అనారోగ్య కారణాలతో తుది శ్వాస విడవగా బుచ్చయ్య మృతదేహానికిహుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రణవ్ వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు వున్నారు.

## పరిగి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర కుదవన్పూర్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక ఆవిష్కరణ డాక్టర్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరివారని రాజ్యాంగం ప్రకారమే దేశం ప్రజలందరికీ హక్కులు బాధ్యతలు ఉన్నాయని రాజ్యాంగం ప్రకారము ప్రజలందరూ సమానులని ఆదేశ సూత్రాల అనుగుణంగానే పరిపాలన సాగుతుందని పరిగి మండల విద్యాధికారి శ్రీ ఏం గోపాల్, స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నాపూర్ శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మూత్యప్ప, మంచన్పల్లి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్,జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ మాట్లాడుతూ పరిగి మండలంలోని ఖుదావన్ పూర్ గ్రామంలో ఈనెల 8వ తేదీ నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమము కలదు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర గోడ పత్రికను మండల విద్యాధికారి గారు ఆవిష్కరణ చేసి ఆయన ఆశయాలను భావజాలాన్ని ప్రజలకు వివరింపజేసి చైతన్యవంతులుగా చేయాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కుదాన్పూర్ ఉపాధ్యాయులు నర్సింలు,ఎండి ఉస్మాన్అలీ, బుచ్చన్న, జాఫర్ పల్లి వెంకటయ్య,రామన్న, సాలెటి వెంకటే, శ్రావణ్,అనంత విద్యాసాగర్, ఎం.వి.ఎఫ్ రాములు,రాములు ,బాల్రాజ్ ,భీమయ్య, రాజన్న,నర్సింలు , సత్తయ్య , కృష్ణయ్య సార్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ఏటీసీ సెంటర్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెంపొందుతాయి ప్రభుత్వ విప్



**రుద్రంగి, డిసెంబర్ 4: (మన వార్త ప్రతినిధి కంటి స్వామి)** రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటుతో మండలంతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ సందీప్కుమార్ ఝా, అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థల పరిశీలన చేశారు. స్థానిక అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ వెళ్ళే యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా ట్రైనింగ్ ఇవ్వనుండటంతో వారికి తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించి వారికి ఏమైన సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్లేగ్రౌండ్ సరిగా లేదని వారు చెప్పగా ఆటస్థలం చదును చేయాలని, ఆటలకు కావలసిన సామాగ్రిని అందించాలని ఎంపీడీఓకు కలెక్టర్ సూచించారు. పాఠశాలలో హిందీ టీచర్ లేరని విద్యార్థులు తెలుపగా వెంటనే భర్తీ చేయాలని డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వంటశాలలో బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్, ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తర్రె మనోహర్, మోహన్రెడ్డి, అభిలాష్, యాదయ్య, నర్సరెడ్డి, లచ్చిరెడ్డి, గండి నారాయణ, పల్లి గంగాధర్లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**డిసెంబర్ 4,హనుమకొండ జిల్లాబీ పరకాల మండలంబీ (మనవార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.

బుధవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా 18మరియు 19వ వార్డులో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యటించారు. అనంతరం ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వక్ బోర్డు ప్రాపర్టీలను కాపాడుతామని, వక్ బోర్డు నుండి పెన్షన్ నుండి పెన్షన్ ఇప్పించేలా కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తామని, ఇది మనందరి ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. ప్రతి ఇంటిలో నాలుగు కుటుంబాలు కూడా ఉన్నాయి, త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ఇందుకు ఇటీవల సామాజిక ఆర్థిక కుల గణన చేసిందన్నారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యత, శిథిలా వ్యవస్థలో ఉన్న ఇంటికి రెండో ప్రాధాన్యత, ప్రతి ఒక్క అర్హులైన నిరుపేదలందరికీ ఐదు సంవత్సరాలలో ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. పరకాల పట్టణ అభివృద్ధికి ప్రవేట్ కన్సల్టెన్సీ ద్వారా డిపిఆర్ ను తయారుచేసామని, త్వరలో నిర్మాణ పనులు చేపట్టబోతున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో పెట్టి ప్రజలకు వివరించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పు ఉన్నదాన సంగతి ఏ సందర్భంలో కూడా తెలియజేయలేదు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో దరఖాస్తులు స్వీకరించి గ్రామసభలు ఏర్పాటుచేసి గ్రామాలలో ఉన్న వారికి ప్రియారిటి ప్రకారం ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.

# యువజన కాంగ్రెస్ ఇల్లంతకుంట మండల అధ్యక్షునిగా ఎర్రోజు సంతోష్ కుమార్

**ఇల్లంతకుంట డిసెంబర్: 04 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎర్రోజు సంతోష్ కుమార్,ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ,నా పై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి,సహకరించిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా వంతుగా మండల కాంగ్రెస్ పార్టీ కోసం ఎర్రోజు సంతోష్ కుమార్,అనే నేను పార్టీ కోసం కష్టపడి అందరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎమ్మెల్యే యొక్క సహాయ సహకారాలతొ పరిష్కరించే విదంగా కృషి చేస్తానని హామీ తెలిపారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**హసన్ పర్తి డిసెంబర్ 4(మనవార్తప్రతినిధి కొడెపాక (శ్రీకాంత్):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని (ఎం జె ఎఫ్) వర్కింగ్ జర్నలిస్టులు బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ను జిల్లా కలిశారు. జర్నలిస్టుల సమస్యలపై ఎమ్మెల్యే కి వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వము నుండి ఎలాంటి ఆదరణ లేనందున ఈ రాష్ట్ర ప్రభుత్వం ( ఎం జె ఎఫ్) కమిటీ కి ప్రభుత్వ స్థలంలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని ఇప్పుడు రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింప జేసే విధంగా ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో (ఎం జె ఎఫ్) మండల అధ్యక్షుడు సందెల రాజు, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, కోడేపాక శ్రీకాంత్, పోగుల రాజకుమార్, ఎర్ర కుమార్, జన్ను అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లు నందినమ్మ జన్మదిన వేడుకలు



**వరంగల్ డిసెంబర్ 4(మనవార్తప్రతినిధి):** వరంగల్ మామునురు43వ డివిజన్ లో ఫణీష్ నాయుడు యువసేన ఆధ్వర్యంలో లో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు బట్టీవిక్రమార్క గారి సతీమణి మల్లు నందినమ్మ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించరు వేడుకల్లో పాల్గొన్న 43వ డివిజన్ కార్పొరేటర్ ఇదురు అరుణ విక్టర్ గారు మరియు ఫణీష్ నాయుడు యువసేన నాయకులు ఇదురు అఖిల్ ,యూసఫ్ జయద్ తంజిల్ రషీద్, ఒడ్డపల్లి ప్రకాష్, నవనీత్, కోమారెల్లి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.